## వ్యవస్థగా జీవించడమే రావిశాస్త్రి రచనల ఉద్దేశం



సదస్సులో ప్రసంగిస్తున్న ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు

కొండాపూర్, నవంబర్ 18 : సమాజంలో ప్రజలు ఆత్మనూన్యత, పిరికితనంతో బతకడానికి ఆధిపత్య భావజాలమే ప్రధాన కారణమని, దాన్ని పోగొట్టుకోవాలంటే వ్యక్తిగా ఉండటం కంటే వ్యవస్థగా జీవించడం వల్లనే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఆ దిశగా రావిశాస్త్రి తన రచనలను కొనసాగించినట్లు హెచ్‌సీయూ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఎంఏ తెలుగు విద్యార్థుల అధ్యయనంలో శనివారం నిర్వహించిన రావిశాస్త్రి 'అల్పజీవి' విద్యార్థి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసగించారు. అల్పజీవి నవల ద్వారా రావిశాస్త్రి రచనా శిల్పం, వస్తువు, పాత్రలు, మనస్తత్వ చిత్ణ, నామౌచిత్యం, భావజాలం వంటి కోణాల్లో పత్రాలు సమర్పించవచ్చన్నారు. నన్నయ్య, పాల్కురికి సోమన, తిక్కన, ఎర్రన, శ్రీనాథుడు, పెద్దన, శ్రీకృష్ణదేవరాయలు, మొల్ల, కాళోజీ పేర్లతో వివిధ గ్రూపులుగా ఏర్పడి సదస్సులో పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



సాంస్కృతిక ప్రదర్శనలిస్తున్న చిన్నారులు

కొండాపూర్, నవంబర్ 18 : మాదాపూర్‌లోని శిల్పారామంలో 'బాలల పండుగ' పేరుతో రెండు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ప్రదర్శనల్లో 126 మంది కళాకారులు పాల్గొని పలు అంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. శిరీష దేవులపల్లి శిష్య బృందం కర్ణాటక గాత్ర కచేరి, సుస్మితశర్మ శిష్య బృందం ఒడిస్సీ నృత్యాలు, స్మితమాధవ్, సాహితి అజ్జరపు, ప్రియా శిష్య బృందాలు భరతనాట్య ప్రదర్శనలు, డాక్టర్ జ్యోతి శేఖర్, జ్యోతి, పావని శ్రీలత, నూతి సాత్విక శిష్య బృందాలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు, డాక్టర్ చంద్ర తప్ప సహా రాయ్ శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రదర్శనల అనంతరం చిన్నారి కళాకారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.



ప్రచారంలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థి అరెకపూడి గాంధీ



తులసీవనం అపార్టుమెంట్ వాసులతో విప్ గాంధీ

# బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ పక్కా

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ ధీమా



బీఆర్‌ఎస్ అభ్యర్థి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి హారతిపట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

మాదాపూర్, నవంబర్ 18: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బీఆర్‌ఎస్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హఫీజ్‌పేట్ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే గాంధీ బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ. 9 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. శేరిలింగంపల్లి ప్రజలు తనను మరోసారి గెలిపించాలని ఆయన కోరారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక

అనంతరం 200 మందికి పైగా కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అహర్నిశలు ప్రజల కోసమే పనిచేశా.. గెలిపించండి : గాంధీ

మియాపూర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కూకట్‌పల్లి డివిజన్ పరిధి సగమే అయినా పూర్తిస్థాయి అభివృద్ధికి పాటుపడ్డామని ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్,ఆస్బెస్టాస్ కాలనీలలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, పార్టీ శ్రేణులతో కలిసి విప్ గాంధీ శనివారం ఇంటింటి ప్రచారం చేశారు.

### క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి : ప్రభుత్వ గాంధీ

శేరిలింగంపల్లి పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ రంగారావు, పాల్గొన్నారు.

*ఆల్విన్ కాలనీ డివిజన్ తులసీవనం అపార్టుమెంట్‌వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రంగారావుతో కలిసి విప్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తులసీవనం వాసులకు రోడ్డు విస్తరణతో మరింత సౌకర్యం కలిగిందన్నారు. ఏడాదిలో 330 రోజులు ప్రజల కోసమే పని చేశానని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, మహిళా నేతలు, వివిధ కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత

శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు యాదగిరి గౌడ్ విప్ గాంధీ సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్, బీఆర్‌ఎస్ నేతలు రాజుయాదవ్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

# గాంధీ గెలవాలి.. అభివృద్ధి జరగాలి..



ఆల్విన్ కాలనీలో ప్రచారం చేస్తున్న గాంధీ సతీమణి శ్యామల,కుటుంబ సభ్యులు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్



చందానగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మంజులారెడ్డి

మియాపూర్, నవంబరు 18 : నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాంధీని మూడోసారి గెలిపించుకోవాలని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గాంధీకి మద్దతుగా మయూరీనగర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. అవినీతి మరక లేని చిత్తశుద్ధి కలిగిన నాయకుడికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, విప్ సతీమణి ఆరెకపూడి శ్యామల, కుటుంబసభ్యులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. హైదర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు , వివేకానందనగర్ డివిజన్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవిలు ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్‌ఎస్‌ను గెలిపిచాలని ఓటర్లను కోరారు.

### మద్దతు తెలుపుతున్న ప్రజలు

కొండాపూర్ : అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసే బీఆర్‌ఎస్ పార్టీనే ప్రజలు కోరుకుంటున్నారని చందానగర్ కార్పొరేటర్ మంజులా రఘునాథరెడ్డి అన్నారు. శనివారం బీఆర్‌ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. అబద్ధాలతో ప్రజల ముందుకు వస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లతోనే సమాధానం చెబుతారన్నారు. అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ శనివారం డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటేసి అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**గౌరవనీయులైన 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, ఖమ్మం**

I.A.No. 3/2020
In
O.S.No. 112/2017

**బిట్వీన్ :-** మడూరి శ్రీనివాసరావు, తండ్రి : లేట్ మడూరి చంద్రయ్య, వయస్సు : 57 సం||లు, వృత్తి : వ్యవసాయం, నివాసం : ఇ.నెం. 5-3-2, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా ...వాది

మరియు

1. మడూరి సబిత, వయస్సు : 30 సం|.లు, వృత్తి : గృహిణి, భర్త : కొండల్ రావు, నివాసం : ఇ.నెం. 5-3-2/1, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.4
2. మడూరి నాగమణి, భర్త : లేటు మడూరి వెంకట నారాయణ, వయస్సు : 54 సం||లు, నివాసం : ప్లాటు నెం. 204, సెకండ్ ఫ్లోర్, 6వ పేజ్, కె.పి.హెచ్.బి. కాలని, నియర్ వాటర్ ట్యాంక్, హైదరాబాద్. ...ప్రతివాది నెం.6
3. గంటా అనురాధ, భర్త : గంటా ప్రసాద్, తండ్రి : మడూరి వెంకట నారాయణ, నివాసం : ప్లాటు నెం. 87, రోడ్డు నెం.6, మైత్రి నగర్, పేజ్-2, మియాపూర్, షేర్ లింగం పల్లి, హైదరాబాద్. ...ప్రతివాది నెం.8
4. గంటా ప్రసాద్, వయస్సు : 38 సం||లు, వృత్తి : ప్రవేట్ ఎంప్లాయి, తండ్రి : సుబ్బయ్య, నివాసం : ప్లాటు నెం. 87, రోడ్డు నెం. 6, మైత్రి నగర్, పేజ్-2, మియాపూర్, షేర్‌లింగంపల్లి, హైదరాబాద్....ప్రతివాది నెం.9
5. గంటా కుషాశ్రీ, వయస్సు : 19 సం||లు, వృత్తి : స్టూడెంట్, తండ్రి: గంటా ప్రసాద్, నివాసం : ప్లాటు నెం. 87, రోడ్డు నెం. 6, మైత్రి నగర్, పేజ్-2, మియాపూర్, షేర్‌లింగంపల్లి, హైదరాబాద్. ...ప్రతివాది నెం.10
6. గంటా కుషలా, వయస్సు : 23 సం||లు, వృత్తి : స్టూడెంట్, తండ్రి: గంటా ప్రసాద్, నివాసం : ప్లాటు నెం. 87, రోడ్డు నెం. 6, మైత్రి నగర్, పేజ్-2, మియాపూర్, షేర్‌లింగంపల్లి, హైదరాబాద్. ...ప్రతివాది నెం.11
7. శిరిషా కొంగరు, వయస్సు : 34సం||లు, వృత్తి : గృహిణి, భర్త : లక్ష్మణ్ రావు నంబూరు, నివాసం : ఇ.నెం. 7-15/63, సాయిపుర కాలని, సిద్ధార్థనగర్, దమ్మిగూడ, నాగారం, కె.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. ...ప్రతివాది నెం.24

**నోటీసు**

పైన తెలిపిన వాది, పైన తెలిపిన న్యాయస్థానం నందు పార్టీషన్ కొరకు దావా వేసినారు. అటి దావా తేది. 28-11-2023న వాయిదా ఉన్నది. కావున పైన తెలిపిన కేసులో ప్రతివాది నెం.4, 6,8,9,10,11 మరియు 24 వారు హాజరు కొరకు ఉన్నది. కావున పైన తెలిపిన ప్రతివాదులు నెం.4 నుండి 25వరకు ది. 28-11-2023న ఉ.గం. 10-30ని||లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మాణించబడును.

కోర్టు వారి అనుమతితో

**జి. మోజెస్ క్రిష్టఫర్, నోటరీ, న్యాయవాది, ఖమ్మం**
ఇ.నెం. 15-11-193/301, ఓం సాయి బృందావనం,
వి.డి.ఓస్ కాలనీ,ఖమ్మం, సెల్ : 9849128958

ఖమ్మం.
ది.17-11-2023

**IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL**
**O.S No. 7 of 2023**

Between:
Spike Staffing Private Limited, Rep by Director Sateesh Kumar Akenapally, S/o Laxmaiah Akenapally, aged about 49 years, Office at Flat No. 5A, H. No. 1-2-412/4/1, Domalguda, Gagan Mahal, Hyderabad-500029. ...Plaintiff

AND

1. Goutham Mootha, S/o Mootha Gopala Krishna Aged about 44 years, Occ: Business, R/o Villa No. 20, Meenakshi Bamboos, Gachibowli, Hyderabad, Mailid: mg_appl@yahoo.com
2. Suresh Reddy Yeleti, S/o. Yeleti Mohan Reddy, Aged about 48 years, Occ: Business, R/o. Villa No. 3, Palm Meadows, Near Dhola ri Dhani, Kompally, Ranga Reddy, 500014.
3. Narne Estates Private Limited Rep by its Director Shantha Rangarao Narne Having its office at # 1, Gunrock Enclave, Secunderabad Hyderabad, Telangana 500009. ...Defendants

To,
1. D-1 : Goutham Mootha, S/o Mootha Gopala Krishna Aged about 44 years, Occ: Business, R/o Villa No. 20, Meenakshi Bamboos, Gachibowli, Hyderabad, Mailid: mg_appl@yahoo.com
2. D-2 : Suresh Reddy Yeleti, S/o. Yeleti Mohan Reddy, Aged about 48 years, Occ: Business, R/o. Villa No. 3, Palm Meadows, Near Dhola ri Dhani, Kompally, Ranga Reddy, 500014.

Whereas the plaintiff has filed the above said suit i.e., OS No. 7 of 2023, against the above-mentioned persons before the above-mentioned Court. For Injunction against Schedule Property and the Defendant No. 3 filed vakalatand as the notices sent to Defendant No.1 and 2 have been returned and the plaintiff has filed petition seeking substitute service of notice on Defendant No.1 and 2 as you are wantedly returning the summons and notices sent to you by post and the Hon'ble Court was pleased to order substitute services on all of you by way of paper publication, Hence the present Paper Publication is being caused intimating you that the above said case, and it is posted for your counter and written statement if any, on 22/01/2024, before the above mentioned Court, so you the above named Defendant No. 1 and 2 is hereby intimated that you are required to show cause on 22/01/2024 at 10:30 AM, in person or by a pleader/advocate, duly instructed, as to why the reliefs prayed for, in the said suit and petition filed by the plaintiff should not be granted. Take notice that, in case of default by you the said suit and petition will be disposed off on merits.

**SCHEDULE OF PROPERTY**

All that the land admeasuring to 9680 Sq Yds situated in Sy No. 367, situated at Pudur Village, Medchal Mandal, Medchal-Malkajgiri District and commonly bounded by:-
NORTH : Land in Sy No. 389
SOUTH : 100" ft wide road
EAST : Land of Y. Suresh Reddy
WEST : 30" ft wide road

**// By order of the Court //**

**Sd/- Mr. V. VENKATA NAGA RAJU**
**ANNE DEVI SUBHASHINI**
**RAJA NARSIMHA,** ADVOCATES
Office at: # 8-43/23/1/E/2,
Srinivas Colony, Uppal,
Medchal-Malkajgiri District-500039.